క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని కోరారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం


గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

హాలియా : ధనుర్మాసోత్సవం ముగింపు సందర్భంగా సోమవారం హాలియా పట్టణంలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనారాఘవాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడారు. గోదాదేవి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ప్రతిభను నిరూపించుకోవాలి


క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న సీఐ నూకల వేణుగోపాల్ రెడ్డి

నిడమనూరు : యువకులు క్రికెట్‌లో తమ ప్రతిభను నిరూపించుకోవాలని ముకుందాపురానికి చెందిన పఠాన్ చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముకుందాపురంలో ఆదివారం ఆయన నిడమనూరు, త్రిపురారాం మండలాలకు చెందిన 8గ్రామాల యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. మండలంలోని ముకుందాపురం, కన్నెకల్, నారమ్మగూడెం, గారకుంటపాలెం, త్రిపురారం మండలానికి చెందిన కామారెడ్డి గూడెం, బెజిజ్కల్, పెద్దదేవుల పల్లి గ్రామాలకు చెందిన యూత్‌కు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశ శంకర్, ఎంపీటీసీ మంజుల శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ సలీం, యాదగిరి, సయ్యద్ జాన్, శ్రీను, మల్లేష్, నేతాపురం ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, నయీమ్ బాషా, ఇబ్రహీం పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


ట్రోఫీని అందజేస్తున్న జాలె నర్సింహారెడ్డి

చందంపేట : యువత క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బుడ్డోనితండాలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుకు ఆయన ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. విజేతగా నిలిచిన బుడ్డోనితండా జట్టుకు రూ.15వేలు, రన్నరప్‌గా నిలిచిన యాపలపాయ జట్టుకు రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాల తిలక్‌రెడ్డి, సర్పంచ్ బాలు, ఉప సర్పంచ్ యాదయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

కంటిపరీక్షలు చేయించుకోవాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమాణాచారి అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఆశ వర్కర్లు, ఆర్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, 19న మున్సిపాలిటీల్లో ప్రారంభం అవుతున్నందున ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం 100 రోజులు ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈ అశోక్, ఏసీపీ ప్రసాద్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాగితాలకే పరిమితం !

- తనిఖీలు చేపట్టని మున్సిపల్ హెల్త్ విభాగం
- దుకాణసముదాయాల్లో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం


మిర్యాలగూడలోని ఓషాప్‌లో రక్షణ లేకుండా వేలాడదీసిన మటన్


మిర్యాలగూడలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఆరబోసిన అన్నం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన హెల్త్ తనిఖీలు తూతూ మంత్రంగా తనిఖీలను చేపడుతూ చేతులను దులుపుకుంటున్నారు. కానీ అధికారుల మాటలు కాగితాలకే పరమితం చేస్తున్నారు. కానీ ఆచరణలో మాత్రం శూన్యం. పారిశ్రామికంగా రోజు రోజుకు పెరిగిపోతున్న జానాభాతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు గతంలో ప్రతిష్టాత్మకంగా హెల్త్‌వింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ వింగ్ ఆహార పదార్థాలతో పాటు పరిశుభ్రంగా లేని ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు అపరిశుభ్రంగా ఉన్న షాపులపై చర్యలను తీసుకునేందుకు ఏర్పాటు చేశారు. గతంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టిన మున్సిపల్ అధికారులు ఇటీవల కాలంగా శానిటేషన్ విభాగానికి అప్పగించడంతో ఆ హెల్త్ వింగ్ పూర్తిగా పని చేయకుండా పోయింది.

తూతూ మంత్రంగా తనిఖీలు

గతంలో ఒక సూపర్‌వైజర్, ఇద్దరు జవాన్లతో పాటు మరో 10మంది పారిశుద్ధ్య సిబ్బందితో వింగ్‌ను ఏర్పాటు చేశారు. వింగ్‌కు మాత్రం శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం ఆగిపోయింది. ప్రత్యేకంగా ఈ హెల్త్ వింగ్‌లు బేకరిలు, హోటళ్లు, తోపుడు బండ్లతో పాటు చికెన్, మటన్, చేపల మార్కెట్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంటే ఆ షాపుల నిర్వాహకులకు జరిమానాలు విధించాల్సి ఉంటుంది. అయితే పై అధికారుల ఒత్తిడి మేరకు ఆ షాపుల్లోకి రెండు, మూడు నిమిషాల పాటు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు

ప్రధానంగా మటన్, చికెన్‌తో పాటు చేపల షాపుల వద్ద మురుగు కాల్వల్లో వేస్టేజీ మొత్తం వేయడంతో ఈగలు, దోమలు ఉంటున్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. అదే విధంగా మేకలు, గొర్రెలను పశు సంవర్థకశాఖ అధికారులు ఆరోగ్యంగా ఉందని ధ్రువీకరణ చేస్తేనే కోయాల్సి ఉంది. కానీ అవి ఆరోగ్యం ఉంటున్నాయా..లేదా.. అనేది కూడా మున్సిపల్ శాఖ వారికి తెలియడం లేదు. చనిపోయిన, ముందు రోజు కోసిన మాంసాన్ని ఫ్రీజ్‌లలో పెట్టి అమ్ముతున్నారని ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే హెల్త్‌వింగ్‌లోని కొంతమంది తాము దాడులు చేసేందుకు వస్తున్నామని ముందుగానే షాపుల వారికి సమాచారం అందిస్తుండడం కోస మెరుపు. అయితే అధికారులు షాపుల వద్ద వచ్చి తూతూ మంత్రంగా వచ్చి హడావుడి చేసి వెళ్లిపోతున్నారు. కేవలం తనిఖీల సమయంలో ఫొటోలకు ఫోజుల ఇచ్చి రెండు, మూడు షాపుల తిరిగి వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హెల్త్ వింగ్‌ను పటిష్టపరుస్తాం



పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని హెల్త్ వింగ్‌ను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీకి కేవలం హెల్త్ అసిస్టెంట్ పోస్టు మాత్రమే ఉంది. గతంలో హెల్త్ వింగ్ ఉన్నప్పటికీ సరిగా పని చేయలేదు. అందు వలన హెల్త్ వింగ్‌ను ప్రక్షాళన చేయడంతో పాటు ఆ వింగ్‌లో కౌన్సిలర్లను తీసుకునేందుకు పాలక మండలిలో చర్చిస్తాం.

-రవీందర్ సాగర్,
మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

వెంకట్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం


వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మండలంలోని జిల్లేపల్లి సర్పంచ్ స్వర్గీయ సంకేపల్లి వెంకట్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వెంకట్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతేడాది పార్టీ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో వెంకట్‌రెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. నిత్యం గ్రామ సమస్యలను మాత్రమే తమ దృష్టికి తీసుకొచ్చేవాడని, వెంకట్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీవ చింతపల్లి సుభాష్, శిరందాసు కృష్ణయ్య, కేసాని లింగారెడ్డి, రిటైర్డ్ ఈఎన్‌సి సత్యనారాయణరెడ్డి, వడ్త్య దేవేందర్, వెంకటయ్య, సైదమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలి


ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సీతారాపురం, గాంధీనగర్‌లలో మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని, ప్రతి ముగ్గు ఆదర్శంగా నిలిచే విధంగా యువతు ఆలోచిపం చేసే విధంగా ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, మంగారెడ్డి, అయ్యూబ్, పరశురాములు, పాదూరి గోవర్ధన్, గాదెపద్మ, అరుణ, యాదగిరి, మల్లయ్య, క్రాంతి, మల్లయ్య, యేసు, హరిబాబు, పులమ్మ, జగన్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కు అండగా నిలబడాలి

- ఎమ్మెల్యే నోముల భగత్


పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : బీఆర్‌ఎస్‌కు ప్రజలందరూ అండగా నిలబడాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గుర్రంపోడు మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం పట్టనంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో జరుగుతున్నటువంటి అనేక సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలంతా కలిసి బీఆర్‌ఎస్‌లో చేయడం సంతోషకరమన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు తరలివచ్చేందుకు చేపూర్ గ్రామస్తులంతా కలిసి ముందుకు రావడం గొప్ప నిర్ణయమన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వాదం వారి చల్లని దీవెనలు సీఎం కేసీఆర్‌కి ఎప్పటికీ ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి : ఏఐఎస్ఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దీన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏఐఎస్ఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అర్షద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు

చరిత్రాత్మకం కానున్న ఖమ్మం సభ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ సభ చరిత్రాత్మకం కానుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ నేతలు, ప్రగతిశీల నాయకులు హాజరవుతున్న ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీ అరాచక పాలనకు చమరగీతం పాడేలా సమరశంఖం పూరిస్తామని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ సత్తాను దేశానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, మాధవరం సునీతాజనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, సర్వయ్య, వెంకటేశ్వర్‌రావు, తిరుపతయ్య, దస్రునాయక్, లింగారెడ్డి, పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం


కేక్ కట్ చేస్తున్న రమేశ్, తదితరులు

దేవరకొండ : బీఎస్పీ(బహుజన సమాజ్ పార్టీ)తోనే రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం సాధ్యపడుతుందని ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రమావత్ రమేశ్‌నాయక్ అన్నారు. ఆదివారం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలను దేవరకొండ పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్‌నాయక్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బహుజన రాజ్యం రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు గొట్టి శ్రీరాములు, కొండ లలిత, ఇమ్రాన్, జాన్, శ్రావణ్, మంగు నాయక్, సత్యం, ప్రశాంత్ పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు


గంగమ్మ తల్లి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న యాదవులు

హాలియా : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా వెలిసిన గంగమ్మ తల్లి విగ్రహం వద్ద సోమవారం హాలియా యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యాదవులు గంగమ్మ తల్లి విగ్రహం వద్ద గొర్రె పొట్టేలును బలిచ్చి అమ్మవారికి నైవేద్యంగా పెట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ హాజరై గంగమ్మ తల్లి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, యాదవ సంప్రదాయాల ప్రకారం భేరీ కొట్టారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, అనుముల మాజీ ఎంపీపీ అల్లి నాగమణి పెద్దిరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు కాశీ యాదవ్, ఉద్యోగ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, సైదులు, భిక్షం, సీఐ ఆంజనేయులు, ఎక్సైజ్ సీఐ మల్లయ్య, బూడిద గోవింద్, తిరుపతయ్య, మనాది రవీందర్, కొట్టె సైదులు, కట్టెబోయిన అనిల్‌కుమార్, సంద్రాల రవి, భాస్కర్, రాజశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

పెద్దవూర : యువత క్రీడల్లోనూ, జీవితంలోనూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని పులిచర్ల గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించి మాట్లాడారు. ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడకుండా గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోర మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో, హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో 500మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎడ్వర్డ్, ప్రమీల, సభ్యులు విద్యాసాగర్, సులోమన్, సామేల్, దేవకుమార్, శ్యాంసన్, పరమేశ్, యాదగిరి, కృష్ణయ్య, సురేస్, విజయ్, ఎలీషా, మహేందర్, వెంకటయ్య, జనార్ధన్, పద్మ, నాగరాజు, సుగంద, వెంకటరమణ, సుజాత, యాదమ్మ,ఆకాశ్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఉప సర్పంచ్‌పై వీగిన అవిశ్వాస తీర్మానం


బెజ్జికల్‌లో అవిశ్వాసం వివరాలు నమోదు చేయిస్తున్న మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య

త్రిపురారం : సమయానుసారం అవిశ్వాస తీర్మానానికి కోరం లేకపోవడంతో నోటీసు రద్దు అయ్యి వీగిపోయినట్లు డిప్యూటీ డిస్ట్రిక్ ఎలక్షన్ ఆఫీసర్, మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య తెలిపారు. సోమవారం మండలంలోని బెజ్జికల్ గ్రామ ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం కోరుతూ నోటీసు రావడంతో అధికారులు బెజ్జికల్ గ్రామ పంచాయతీలో అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చెన్నయ్య ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కోరం హాజరుకావడానిక సమయం కేటాయించారు. గ్రామ పంచాయతీకి 8మంది వార్డు సభ్యులుండగా అవిశ్వాస తీర్మానం కోసం ఓటింగ్ జరగాలంటే కనీసం ఐదుగురు వార్డు సభ్యులు హాజరుకావాల్సి ఉండగా కోరం లేకపోవడంతో ఎన్నిక నిర్వహించలేదు. దీంతో నోటీసు రద్దు చేస్తూ అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. ప్రస్తుతం సర్పంచ్‌గా గజ్జల కోటిరెడ్డి కొనసాగనున్నారు. అయితే బెజ్జికల్ గ్రామ పంచాయతీకి ఇండ్ల కౌసల్య సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతిచెందింది. దీంతో ఉప సర్పంచ్‌గా ఉన్న గజ్జల కోటి రెడ్డి ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని పలు అభివృద్ధి పనుల్లో ఆర్థికలావాదేవీలపై అనుమానం వ్యక్తం చేస్తూ ఉప సర్పంచ్ గజ్జల కోటిరెడ్డిపై అవిశాస్వస తీర్మానానికి వార్డు సభ్యులు ఫిర్యాదు చేయడంతో అవిశ్వాస తీర్మానానికి అధికారులు నోటీసు పంపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేసీ ప్రమీలా, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఎస్ఐ శోభన్ బాబు, ఆర్ఐ సైదులు, ఎంపీఓ బిక్షం రాజ్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్ర కుమార్, బిల్ కలెక్టర్ మస్కుల రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి


సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

దేవరకొండ : దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు జీఓనంబర్ 60ప్రకారం వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్‌కు సమ్మె నోటీసు అందజేసి ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ప్రభుత్వం రూ.12,090 ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ దేవరకొండ ఆస్పత్రిలో కార్మికులకు కాంట్రాక్టర్ కేవలం రూ.7500 ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.తక్షణమే పెరిగిన వేతనాలు ఇవ్వకపోతే విధులు బహిష్కరించి సమ్మె చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రామేశ్వరమ్మ, ప్రణయ్, తారమ్మ, కాశయ్య, భద్రమ్మ, లచ్చిరాం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సోమవారం 1997–1998 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్ రెడ్డి, అశోక్, చంద్రమౌళి, నారాయణరెడ్డి, వెంకట్రాంరెడ్డి, దామోదర్, గణపతిరెడ్డి, సత్యనారాయణ, కేశవరెడ్డి, నాగమణి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


నిడమనూరు : గెలుపొందిన క్రీడాకారులతో ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడ : బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నిడమనూరు : మండలంలోని ముకుందాపురంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం బహుమతులు అందజేశారు. ముకుందాపురం సర్కిల్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు బొల్లం రవి, సీఐ నూకల వేనుగోపాల్ రెడ్డి, సర్పంచ్ కేశ శంకర్, కో ఆప్షన్ మెంబర్ సలీం, రామాంజయ్య యాదవ్, గండి కోట యాదగిరి, గజ్జి మల్లేష్, గజ్జి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెంలో రెండు రోజుల నుంచి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రీడలు, ముగ్గుల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి లక్ష్మీఈశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనిలు బహుమతులు అందజేశారు. ముగ్గులు సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దం పడుతాయని, మహిళలందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేసి తమ అభిరుచిని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి శంకర్, చిర్ర పెద్దమారయ్య, పద్మ, దేశిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్, నాగేష్, వెంకటేష్, సందీప్, నాని, శ్రీకాంత్, చంటి, హరీష్, సతీష్, రవి, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

‘108’లో మహిళ ప్రసవం

హాలియా : 108 వాహనంలో ఒక మహిళ ప్రసవించింది. ఈ ఘటన అనుముల మండలంలో సోమవారం చోటు చేసుకుంది. 108 వాహన ఈఎంటీ సునీల్‌కుమార్, పైలెట్ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలరోని మారేపల్లి గ్రామానికి చెందిన గోగు జ్యోతి సోమవారం ఉదయం ప్రసవవేదనతో బాధపడుతున్న విషయాన్ని ఆమె భర్త మధు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. దీంతో వాహన సిబ్బంది మహిళను వాహనంలోకి ఎక్కించి నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో వాహనంలోనే ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, శిశువును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు వాహన సిబ్బంది తెలిపారు.


శిశువుతో 108 వాహన ఈఎంటీ

ఎడ్ల బండ్ల ఊరేగింపు


హోమంతాలపల్లిలో ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న ప్రజలు

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోమంతాలపల్లి గ్రామంలో 122ఏళ్లుగా ఆనవాయితీ నిర్వహిస్తున్న ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం కన్నులపండువగా సాగింది. ఈ ఉత్సవాలను తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాలతో పాటు దేవరకొండ, చారగొండ, మాడ్గుల మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రమేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.